నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం, నవంబరు 28 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# అమరావతికి అధికార ముద్ర పడాల్సిందే..!



అమరావతి రాజధాని పూర్తిస్థాయి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తోంది కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతి రాజధానికి నిధులు ఇవ్వడంతో కూటమి ప్రభుత్వం సత్వరమే అన్ని కార్యాలయాలను పూర్తి చేయడంతో పాటు సకల వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ ఐదేళ్ల కాలంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అమరావతి డిజైన్లు, మాస్టర్ ప్లాన్లు తయారు చేసే పనిలో ప్రభుత్వ యంత్రాంగం ఉంది. అమరావతిని దేశంలోనే ప్రధమ రాజధానిగా అన్ని హంగులు కల్పించేలా ప్లాన్ సిద్ధమవుతుందని ఇటీవల పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. అన్ని వసతులతో పాటు పలు కంపెనీలను అమరావతికి రప్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికను రూపొందిస్తోంది. ఏకంగా నవ నగరాలను అమరావతిలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి...

వార్త 3 లో...

- నవ నగరాలతో అమరావతి నిర్మాణం
- దేశంలో అత్యున్నత పట్టణంగా రూపొందించేందుకు ప్లాన్
- ఇప్పటికే కేంద్రం నిధులు విడుదల
- డిజైన్లు, మాస్టర్ ప్లాన్ తయారు చేసే పనిలో అధికారులు

## వైద్య విద్యార్థిగా ఎదురయ్యే అన్ని సవాళ్లను ఎదుర్కోనాలి

- డా.ఎన్టీఆర్ఆరోగ్య విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఇంచార్జ్ వైస్ వైస్ ఛాన్స్‌లర్ డా.నరసింహ



**పెదకాకాని, మేజర్ న్యూస్:**

వైద్య విద్యార్థిగా ఎదురయ్యే అన్ని సవాళ్లను ఎదుర్కొని సమాజ సేవ చేయాలని డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ వైస్ ఛాన్సర్ డా. నరసింహ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు సిబార్ దంత వైద్య కళాశాలలో గుంటూరు నందు నూతనంగా ప్రథమ సంవత్సరం బిడిఎస్ విద్యార్థినీ, విద్యార్థులకు (2024-25 బ్యాచ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.ఎన్టీఆర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ డా.నరసింహ విచ్చేశారు. ఈ సందర్భముగా వైస్ ఛాన్సర్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయిలో విద్యార్థులు ఎదగాలని, నూతనంగా మొదటి సంవత్సరం బి డి విద్యార్థినీ,

మిగతా 3 లో...

## జల్ జీవన్ మిషన్ పథకాన్ని సమర్థంగా అమలు చేస్తాం

- సహకరించాలని ప్రధాని కోరిన డిప్యూటీ సీఎం పవన్
- ప్రధానితో పవన్ భేటీ
- పలు అంశాలపై చర్చ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

దేశంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు నీరు ఇవ్వాలనే బలమైన సంకల్పంతో రూపొందించిన జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యాలను ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం గాలికొదిలేసిందని, కేంద్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి బుధవారం తెలియచేశారు. జల్ జీవన్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడంలో రాష్ట్ర విజన్ ను ప్రధాని ఎదుట ఉంచారు.

మిగతా 3 లో...

## ఎరువుల షాపులను తనిఖీ చేసిన ఇంటర్నల్ స్క్వాడ్

- అనుమతి లేని ఎరువుల అమ్మకాలు నిలిపివేత
- రూ.2,08,279 విలువ గల పురుగు మందుల స్టాక్ సీజ్
- పొన్నూరు సహాయ వ్యవసాయ సంచారకులు కె. రామకోటేశ్వరీ



వార్త 3 లో...

## రోడ్డు మార్జిన్ లో ఉన్న వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలి

వార్త 3 లో...

## విజయ్‌పాల్‌కు రిమాండ్

వార్త 3 లో...

# నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ





**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:**
స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాలలో అర్ధరాత్రి రహదారు పక్కన చలిలో నిద్రిస్తున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ జరిగింది. పట్టణ ఎస్సై చెన్నకేశవులు చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎందరో అభాగ్యులు భిక్షాటన చేస్తూ నిరాశ్రయులుగా రోడ్ల ప్రక్కన నిద్రిస్తున్నారన్నారు. వీరిని గుర్తించి దుప్పట్లు కప్పి వారిని చలి నుండి కాపాడటం ప్రశంసనీయమన్నారు. వివేకానంద సేవాసమితి వారు చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమములో సమితి అధ్యక్షులు వలివేటి వెంకట సత్య నారాయణ మాట్లాడుతూ వితరణశీలి కాపు వెంకట్రావు ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనమర్లపూడి రామ బ్రహ్మం, వసుమర్తి రామమూర్తి, బీకాం శ్రీనివాస్ సింగ్, ఆలేటి ప్రసాదు, వలేటి మధుబాబు, గుడివాడ రామారావు, ఉన్నం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి కాలనీలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:**
పట్టణంలోని ఎన్టీయార్ కాలనీ కుమ్మరి పాలెంలో వున్న మర్రిచెన్నారెడ్డి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో బుధవారం ఏ 1 చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిభిరం జరిగింది. ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షురాలు గుమ్మడీల పార్వతి మాట్లాడుతూ కుమ్మరి కాలనీ ప్రాంతంలో నిరుపేదలు ఎక్కువగా వుండటం గుర్తించి ఈ ప్రాంతంలో నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ శిబిరంలో నేత్ర పరీక్షలు చేయించుకున్నవారికి ఉచితంగా కంటి శుక్లాలు శస్త్ర చికిత్స చేయించనున్నట్లు తెలిపారు. అలాగే అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ చమిటిగంటి పార్వతి హాజరయ్యారు. కార్యక్రమంలో నాంపల్లి రమేష్, నిడమానూరు హనుమంతరావు, వేంకట స్వామి, చందు, వెంకటేశ్వర్లు, అరుణ, వైద్య సిబ్బంది వున్నారు.

# నీటి సంఘాల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

## - ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:**
గడిచిన 5 సంవత్సరాలలో జల జీవన్ మిషన్ నిధులను ఉపయోగించక పోవడం వల్ల, గ్రామాలలో నీటి సమస్యలు అలాగే ఉన్నాయని మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని వారి నివాస గృహంలో మంగళవారం ఉదయం వారు గ్రామీణ నీటి సరఫరా విభాగం , నాగార్జున సాగర్ కాలువల విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తి పాటి మాట్లాడుతూ నియోజకవర్గంలో డిసెంబర్ 5న జరిగే నీటి సంఘాల ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, చిలక లూరిపేట రూరల్ మండల పరిధిలో పసుమర్రు గ్రామంలో చెరువుకు 6 కోట్ల నిధులతో పనులు పూర్తి అయినప్పటికీ, గ్రామంలో నీటి సరఫరా జరగడం లేదన్నారు. నీటి సరఫరా సమస్యలు నిరంతరం ఎందుకు వస్తున్నాయని, వెంటనే చెరువుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పుల్లారావు ఆదేశించారు. నియోజకవర్గంలో 30 కోట్ల రూపాయల నిధులతో 64 పనులకు సంబంధించి, జల జీవన్ మిషన్ గ్రాంట్ కింద విడుదల అయిన పనుల పురోగతి వివరాలను ప్రత్తిపాటి పుల్లారావు అడిగి తెలుసుకున్నారు.

ఇప్పటివరకూ 18 పనులు పూర్తి కాగా, 5 పనులు జరుగుతున్నాయని, 41 పనులు ఇప్పటివరకూ మొదలు కాలేదని అధికారులు తెలిపారు. ఇక మీదట ప్రణాళికా బద్ధంగా పనులన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి పనులు పూర్తి చేయాలని అధికారులను పుల్లారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంభందిత శాఖల అధికారులున్నారు.

# ఆర్ బి కే లలో అమ్మే విధంగా అధికారులు రైతులకు భరోసా కల్పించాలి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:**
దుగ్గిరాల మండలంలోని ఆర్ వి కె కేంద్రాల్లో రైతులు తమ ధాన్యమును అమ్మే విధంగా అధికారులు రైతులకు భరోసా కల్పించాలని పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం దుగ్గిరాల మండలంలోని గొడవర్రు.

గ్రామంలో నాదెండ్ల మనోహర్ సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. గొడవఅరు. గ్రామ పరిధిలో ధాన్యం రాశుల తేమను చెక్ చేసి రైతులం దరూ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్బికేలలో అమ్మకాలు చేసిన. 24 గంటల్లో నే తమ ఖాతాలో నగదు జమవుతుందని రైతులకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల రెవెన్యూ అధికారి ఐ సునీత తదితరులు పాల్గొన్నారు.

## కమ్మవారిపాలెం, తలార్లపల్లి, వి.అప్పాపురం

# గ్రామాలలో పొలం పిలుస్తుంది






**నూజెండ్ల, మేజర్ న్యూస్:-**
మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి సుగుణా బేగం తెలిపారు. మండలంలోని కమ్మవారిపాలెం,తలార్లపల్లి, వి.అప్పాపురం గ్రామాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంను ఏవో నిర్వహించారు. క్షేత్ర సందర్శనలో భాగంగా వరి, మొక్కజొన్న, కంది, మిరప పంటలను పరిశీలించి రైతు సేవా కేంద్రాల వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో గులాబీ రంగు కాండం తొలుచు పురుగు పైరు మొలకెత్తిన 10-20 రోజులకు ఆశిస్తుందని, పిల్ల పురుగులు మొదట ఆకుల పైన పత్ర హరితాన్ని గోకి తింటాయని, తర్వాత ముడుచుకొని ఉన్న ఆకు ద్వారా కాండం లోపలకి చేరుతాయని, పురుగు ఆశించిన ఆకులు విచ్చుకున్న తర్వాత గుండుసూది మాది రంధ్రాలు లేదా పొడవాటి చిల్లులు వరుస క్రమంలో కనిపిస్తాయని, లార్వాలు ఎదిగే అంకురాన్ని తినడం వలన మొవ్వ చనిపోయి ఎండిపోతుందని రైతులకు వివరించారు. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలును ఎకరానికి 3 కిలోలు చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులలోపు ఆకుల సుడులలో వేయాలని సూచించారు. రబీ సీజన్లో సాగు చేసిన పంటలను ఈ-పంట నమోదు చేయించుకోని, పంటల బీమా పథకంలో నమోదు చేసుకుంటే బీమా ప్రయోజనలు పొందుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. వరి పంటకు రైతు వాటా ఎకరానికి రూ.630/- లు డిసెంబర్ 31లోపు ప్రీమియం చెల్లించడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎలీషా గ్రామ వ్యవసాయ సహాయకులు పి.అశోక్ వీ.రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి అధికార ముద్ర పడాల్సిందే !

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఇక అయిదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి వస్తూనే అమరావతి రాజధాని పనుల మీద యాక్షన్ ప్లాన్ రెడీ చేసింది. అమరావతి రాజధాని అని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. దాని మీద శాసనసభ తీర్మానం చేసింది. టీడీపీ అయిదేళ్ళ పాలనలో అమరావతి రాజధానిగానే అనేక కార్యక్రమాలు చేపట్టారు. డిజైన్లు కూడా అమరావతికి సంబంధించి గొప్పగా తీర్చిదిద్దారు. అమరావతిని ప్రపంచ రాజధానిగా చేయాలని ప్లాన్స్ రూపొందించారు. ఏకంగా నవ నగరాలను అమరావతిలో నెలకొల్పాలని కూడా అంతా సిద్ధం చేశారు. ఈ లోగా వైసీపీ ప్రభుత్వం రావడంతో అమరావతి రాజధాని ప్రభ మసకబారింది. దానికి బదులుగా మూడు రాజధానుల కాన్సెప్ట్ తో వైసీపీ ముందుకు పోయింది.

ఇక అయిదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి వస్తూనే అమరావతి రాజధాని పనుల మీద యాక్షన్ ప్లాన్ రెడీ చేసింది. అంతే కాదు అమరావతికి సంబంధించి. రాజధానిలో జంగిల్ క్లియరెన్స్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టింది. మరో వైపు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పరిచయంతో ప్రపంచ బ్యాంక్ నిధులను పదిహేను వేల దాకా తెచ్చుకుంటోంది. మరో పన్నెండు వేల కోట్ల రూపాయలు వివిధ ఏజెన్సీల ద్వారా వస్తాయని కూడా చెబుతోంది. మొత్తానికి అమరావతి రాజధానిని పరుగులు పెట్టించాలని చూస్తోంది. అయితే ఈ రోజుకీ ఏపీ రాజధాని అమరావతి అని గెజిట్ నోటిఫికేషన్ లేదు అని అంటున్నారు. దీని మీద విశాఖకు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి ఒకరు అమరావతి రాజధాని ఏపీకి అని గెజిట్ నోటిఫికేషన్ ని తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ మేరకు ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు కూడా. ఇవన్నీ పక్కన పెడితే అది అత్యవసరం కూడా అని నొక్కి చెప్పారు. 2024 జూన్ 2 వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంది. ఆ తరువాత అది తెలంగాణాకు రాజధాని అయింది. ఏపీకి రాజధాని అమరావతి అని కేంద్రం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేస్తేనే అన్ని రకాలుగా ఇబ్బందులు తొలగిపోతాయి.దీంతో లేటెస్ట్ గా దీని మీద మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం అమరావతి రాజధాని అని అధికారికంగా ప్రకటించేలా గెజిట్ నోటిఫికేషన్ ని తొందరలోనే తీసుకుని వస్తామని చెప్పారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం తన వంతుగా ప్రయత్నాలు మొదలు పెట్టిందని ఆయన చెప్పారు. ఇక అమరావతి ఏపీకి రాజధాని అని కేంద్రం పార్లమెంట్ లో ప్రకటన చేసింది అని ఆయన గుర్తు చేశారు. దాంతో అమరావతి రాజధాని అన్న దాంట్లో పూర్తి స్పష్టత అంతటా ఉందని అన్నారు.

మరో వైపు తొలి విడత ప్రపంచ బ్యాంకు నిధులు డిసెంబర్ లో వస్తాయని అంటున్నారు. దాంతో అమరావతిలో వివిధ అభివృద్ధి పనులకు టెండర్లను ఖరారు చేసే పనిలో ప్రభుత్వం ఉంది. అదే విధంగా అమరావతిలో అయిదు ఐకానిక్ టవర్లను నిర్మిస్తున్నారు. అదే విధంగా అమరావతికి సంబంధించి పూర్తి స్థాయి డిజైన్ల కోసం కూడా టెండర్లు పిలిచామని మంత్రి నారాయణ చెబుతున్నారు. మొత్తానికి అమరావతి రాజధానిలో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలను ముమ్మరం చేసింది. సో ఆల్ ది బెస్ట్ అని చెప్పాల్సిందే.

# విజయ్‌పాల్‌కు రిమాండ్

● కస్టడీకి ఇవ్వాలని కోరిన పోలీసులు ● 14 రోజులు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు

గుంటూరు. క్రైమ్, మేజర్ న్యూస్

సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌ను పోలీసులు గుంటూరు కోర్టులో హాజరుపర్చారు. 11 పేజీల రిమాండ్ రిపోర్టును కోర్టు ముందుంచిన పోలీసులు.. విజయ్‌పాల్‌ను రిమాండ్‌కు ఇవ్వాలని కోరారు. కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. వాస్తవాలు రాబట్టేందుకు ఇంటరాగేషన్ అవసరమని పేర్కొన్నారు. రఘురామకు చిత్రహింసల కేసులో విజయ్‌పాల్ పాత్ర కీలకమని కోర్టు దృష్టికి తెచ్చారు. చిత్రహింసల వెనుక సూత్రధారులను కనుగొనాల్సి ఉందని పోలీసులు తెలిపారు. రిమాండ్ రిపోర్టు పరిశీలించిన న్యాయమూర్తి విజయ్‌పాల్‌కు 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో విజయ్‌పాల్‌ను పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. రఘురామకృష్ణరాజును కస్టడీలో తీవ్రంగా వేధించారని, సీఐడీ కార్యాలయానికి వెళ్లిన వ్యక్తి నడవలేని స్థితిలో వచ్చారని ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు." రఘురామ కాళ్లను తాళ్లతో కట్టేసి కొట్టారు. ఆయన్ను చంపడానికి ప్రయత్నించారు.




తనపై దాడి విషయాన్ని రఘురామ కోర్టులో చెప్పారు. తప్పుడు నివేదిక ఇచ్చిన జీజీహెచ్ వైద్యులూ నిందితులే. ఈ కేసులో ఇప్పటి వరకు 27 మందిని విచారించాం. నాడు విచారణ సందర్భంగా ఉన్నవారినీ విచారించాం. రఘురామపై దాడి జరిగినట్టు నిర్ధరణకు వచ్చాం. ఆయనను వేధించిన విషయం వీడియో తీసి అప్పటి పెద్దలకు పంపించారు. వారు ఎవరనేది త్వరలో తేలుతుంది" అని రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## వైద్య విద్యార్థిగా ఎదురయ్యే అన్ని సవాళ్లను ఎదుర్కోవాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు ఆట,పాటలో పాల్గొని క్రమశిక్షణ అలవర్చు కోవాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా వైట్ కోట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో హిపోకటికల్ ప్రతిజ్ఞ గావించారు. కార్యక్రమంలో దంత వైద్య కళాశాల డీన్ డా. లింగమనేని కృష్ణ ప్రసాద్,డైరెక్టర్ డా. టి. కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ డా.బి వి.రమణారెడ్డి, నోడల్ ఆఫీసర్ డా.ఎజె.సాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల షాపులను తనిఖీ చేసిన ఇంటర్నల్ స్క్వాడ్

పెదకాకాని, మేజర్ న్యూస్-

ఎరువుల షాపులపై తనిఖీలు నిర్వహించి ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు లేని షాపుల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు ఇంటర్నల్ స్క్వాడ్ పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె. రామకోటేశ్వరి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు, వెనిగండ్ల గ్రామాలలోని ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఈ తనికిలలో పురుగుమందుల లైసెన్సులు, స్టాకు నిల్వలు, వాటికి సంబంధించిన అనుమతి పత్రాలు, కొనుగోలు బిల్లులు, స్టాక్ బోర్డులు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. అందులో భాగంగా 665.5 కిలో/ లీటర్ విలువగల పురుగు మందుల స్టాకును నిలుపుదల చేశారు. వాటి విలువ సుమారు రూ.2,08,279 ఉటుంటుందని తెలిపారు. ఈ స్టాకు సంబంధించిన డీలర్ల వద్ద అనుమతి పత్రాలు లేకపోవడంతోఅమ్మకాలు నిలుపుదల చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి పి.సంధ్యారాణి,సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు మార్జిన్‌లో ఉన్న వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలి

- ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం డిమాండ్

గుంటూరు, మేజర్ న్యూస్ :



గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని స్టార్ గర్ల్స్ హాస్టల్ ఎదురు రోడ్డు నుండి దర్గా వరకు రోడ్డు విస్తీర్ణం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకి రెండు వైపులా ఉన్న పేద కుటుంబాల వారి పాత బట్టల షాపులు నిర్వహించేవారు ఉపాధి కోల్పోయారని వారందరికీ ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని చంద్రగిరి ఏసురత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్టాల్ గర్ల్స్ హై స్కూల్ సమీపంలో పాత బట్టలు అమ్మే దుకాణాలు కోల్పోయి బాధల్లో ఉన్న వారిని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం బుధవారం పరామర్శించారు. ఎమ్మెల్సీ ఏసురత్నం వస్తున్నారని తెలుసుకున్న బాధితులు ఆయనను కలిసి సమస్యను వివరించేందుకు పెద్దఎత్తున ఒకచోటికి చేరడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. వెంటనే అక్కడికి చేరుకున్న నగరం పాలెం పోలీసులు సమస్యను అర్థం చేసుకుని ఎమ్మెల్సీకి రక్షణ గా ఉంటూనే త్వరితగతిన ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ షాపులు కోల్పోయిన వారికి వేరే చోట స్థలము కేటాయించే విధంగా గుంటూరు జిల్లా కలెక్టర్ తో మాట్లాడతానని వారికి భరోసా కల్పించినారు. ఈ కార్యక్రమంలో షాపులు కోల్పోయిన పేద కుటుంబాలు, చుట్టుపక్కల ఉన్న ప్రజలు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జల్ జీవన్ మిషన్ పథకాన్ని సమర్థంగా అమలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ లోని మారుమూల గ్రామాల్లో సైతం ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచి నీరు అందించే జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.23 వేల కోట్లను కేటాయిస్తే, దానిలో కేవలం రూ.2 వేల కోట్లను మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరాలను ప్రధాని మోదీ కి తెలిపారు. ఖర్చు చేసిన నిధుల వల్ల పూర్తయిన పనులు కూడా ఏ మాత్రం ప్రయోజనం లేకుండా, నాసిరకంగా చేశారని పేర్కొన్నారు. ఢిల్లీలో రెండు రోజుల పర్యటనలో భాగంగా జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులను వరుసగా కలిసి రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర పెద్దల ముందు ఉంచిన పవన్ కళ్యాణ్ బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలకమైన అంశాలను ప్రధాని మోదీ కి వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ప్రధాన మంత్రి తో మాట్లాడుతూ "జల్ జీవన్ మిషన్ ద్వారా గత ప్రభుత్వంలో పూర్తయిన పనుల్లో ఏ మాత్రం ప్రయోజనం లేదు.

పనుల కోసం ఖర్చు చేసిన నిధులు సైతం పథక లక్ష్యాలకు దూరంగా ఉన్నాయి. దీనివల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం అందలేదు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో చేసిన పథకం పనులను తగిన విధంగా ఉపయోగించుకొని, జల్ జీవన్ మిషన్ ఆశయాలకు తగినట్లుగా కొత్తగా పనుల్ని మొదలుపెట్టేందుకు సంపూర్ణ డీపీఆర్ ను తయారు చేసింది. పథకం ద్వారా గ్రామీణులందరికీ 24 గంటల స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా, ఎలా ముందుకు వెళ్లాలనే పూర్తి ప్రణాళికతో దీన్ని రూపొందించాం. దీన్ని అమలు చేసేందుకు అవసరమైన అదనపు నిధులను కేంద్రం సానుకూల దృక్పథంతో మంజూరు చేయాలని కోరుతున్నాం. దీనివల్ల రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు నీటి సమస్య లేకుండా చూడాలనేది మా ఆశయం" అని విజ్ఞప్తి చేశారు.

# నాటి తప్పులు సరిచేస్తూ.. ప్రజలకు సేవలు అని..

## కూటమి ప్రభుత్వంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో ప్రక్షాళన సమూలం

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వసతులు మెరుగుపర్చాలి : జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్**

ఆస్తుల క్రయ, విక్రయాలను జరిపే రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వసతులు మెరుగు పరచాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ముడిపడి ఉన్న స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖను గత వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందన్నారు. అనాలోచిత నిర్ణయాలతో అస్తవ్యస్తం చేసిందని తెలిపారు. దీంతో నిర్వహణ అధ్వానంగా మారి నిత్యం సర్వర్ సమస్యలు తలెత్తాయని, రిజిస్ట్రేషన్లకు జనం రోజుల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని గుర్తు చేశారు. నాన్ జ్యుడిషియల్ పత్రాల స్థానంలో ఇ-స్టాంపింగ్ వ్యవస్థ ప్రవేశపెట్టిందని, జనం నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైనా పట్టించుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వ్యవస్థను మొత్తం ప్రక్షాళన చేస్తోందని, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖకు పూర్వ వైభవం తెచ్చేలా చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.

**తప్పులు సరిచేస్తూ.. ప్రజలకు సేవలు చేరువ చేస్తూ ...**

గత వైకాపా ప్రభుత్వం సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లకు శ్రీకారం చుట్టిందని సచివాలయ కార్యదర్శులకు అరకొరగా శిక్షణ ఇచ్చి జాయింట్ సబ్ రిజిస్ట్రార్లుగా గుర్తింపు ఇచ్చిందని, కొన్ని గ్రామ, వార్డు సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా మార్చిందని బాలాజి గుర్తు చేశారు. సచివాలయాల్లో రాష్ట్రంలో లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా అందులో వైసీపీ నాయకులకు సంబంధించి పలు అక్రమ రిజిస్ట్రేషన్లు యథేచ్ఛగా జరిగాయని ఆరోపించారు. కొత్త ప్రభుత్వం రాకతో ఈ విధానం పూర్తిగా రద్దైంద న్నారు. నాటి ప్రభుత్వం నాన్ జ్యుడిషియల్ స్టాంపులు తెప్పించలేక ఇ-స్టాంపింగ్ విధానాన్ని అమలులోకి తెచ్చిందని, నాసిరకం పేపర్లపై ముద్రించి ఇవ్వటాన్ని జనం వ్యతిరేకించారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మొదటగా ఇ-స్టాంపింగ్ విధానాన్ని రద్దు చేసి తిరిగి పాత నాన్ జ్యుడిషియల్ స్టాంపులను అందుబాటులోకి తీసుకొచ్చిందని వెల్లడించారు. గతంలో ఎంకబరెన్స్ సర్టిఫికెట్, సర్టిఫైడ్ కాపీల కోసం జనం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ తిరిగాల్సి ఉండేదని చెప్పారు. ఇక నుంచి ఈసీలు, సీసీలను నేరుగా ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడు చేసుకునే సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. దీంతో పాటు సబ్ రిజిస్ట్రార్ కూర్చునే సీటింగ్ ఎత్తును పూర్తిగా తగ్గించి, ప్రజలకు అందుబాటులో ఉండే ఉద్యోగిగా మార్చారని వెల్లడించారు.



**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వసతులు మెరుగుపర్చాలి...**

ప్రజలకు సేవలను చేరువ చేసిన కూటమి ప్రభుత్వం కార్యాలయాలను ఆధునీకరణపై దృష్టి సారించాలని బాలాజి కోరారు. చిలకలూరిపేట పట్టణంతో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు శిధిలావస్తతకు చేరుకున్నాయని, వీటి స్థానంలో నూతన భవన నిర్మాణాలు కొనసాగిస్తూనే, ప్రజలకు వసతులు మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు.





## బాల్య వివాహాలపై బాలికలకు అవగాహన

చిలకలూరిపేట రూరల్, **మేజర్ న్యూస్:**

మండలంలోని పోతవరంలో వున్న కస్తూరిబా బాలికా పాఠశాలలో బాల్య వివాహాల వలన కలిగే కష్ట నష్టాల గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా బాలికలకు పలు విషయాలను విషయ నిపుణులు వివరించారు. గుడ్ టచ్, బాడ్ టచ్ వంటి సున్నిత విషయాలను బాలికలకు వివరించారు. ఎదిగే ఆడపిల్లల శరీరంలో వచ్చే మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి విషయాలు వివరించారు. ఈ సందర్భంగా మనరాష్ట్రం బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గా రూపు దిద్దుకునేందుకు కృషి చేస్తామని బాలికల చేత ప్రతిజ్ఞా చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు,పాఠశాల ప్రత్యేక అధికారిని నశ్రీఫున్, పంచాయితీ సెక్రటరీ, మహిళా పోలీస్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయనిలు పాల్గొన్నారు.

## విజేతలను అభినందించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

పట్టణంలోని నారాయణ స్కూల్‌కి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించారు, శ్రుతన్ గోల్డ్ మెడల్, ఎండి ఫరూక్ సిల్వర్ మెడల్ సలివేంద్ర హేమల్ బ్రాంజ్ మెడల్,దూలం భాస్కర్ బ్రాంజ్ మెడల్, రాజరాపు యశశ్విని బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరందరిని సత్తెనపల్లి నియో జకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారా యణ అభినందించారు.



ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం మరియు నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేపై తనిఖీ : డిప్యూటీ డి ఎం హెచ్ ఓ

మాచవరం, **మేజర్ న్యూస్:** మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వే కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో పద్మావతి బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులకు ఆయుష్మాన్ భారత్ ద్వారా రక్తహీనత దేహ పరీక్షలు నిర్వహించి సమగ్ర నివేదిక తయారు చేస్తారన్నారు ఆర్ బి ఎస్ కే కార్యక్రమం ద్వారా ఈ ప్రోగ్రాములు కండక్ట్ చేసామన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మూడు టీంలు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఈ క్యాంపు నిర్వహించాలన్నారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ప్రసాద్ డాక్టర్ అన్వేష్ ఏఎన్ఎంలు



ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పొదుపుతో జీవన భరోసా

## ఆర్థిక లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

## ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో పలు బ్యాంకు శాఖల మేనేజర్లు

**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**

ప్రతి కుటుంబం తమకు వస్తున్న ఆదాయంలో ఐదు శాతానికి మించి పొదుపు చేస్తే జీవనానికి భరోసా కలుగుతుందని, ఆర్థిక లావాదేవీల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మండల పరిధిలోని పలు బ్యాంకు శాఖల మేనేజర్లు వివరించారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో భారతీయ రిజర్వు బ్యాంక్ వారి సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్( ఖాతాదారుల చైతన్య, అవగాహన సదస్సు )కార్యక్రమం జరిగింది. ల్యాంప్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కొండపల్లి వేంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ బి. సందీప్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ప్రభుత్వ బ్యాంక్ ద్వారానే లావాదేవీలు జరపాలనీ, ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష లాంటి ఇన్స్యూరెన్స్ లు కలిగి వుండాలని, డిజిటల్ పేమెంట్స్ గురించి పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. సెంట్రల్ బ్యాంకు ముప్పాళ్ళ శాఖ మేనేజర్ డి.రవికుమార్ మాట్లాడుతూ వడ్డీతో కూడిన పొదుపు,రక్షణ ప్రభుత్వ బ్యాంకుల ద్వారానే సాధ్యమని, సైబర్ నేరాల గురించి అందరూ తెలుసుకోవాలన్నారు.జన




కూడళ్ళలో వుండే ఫ్రీ వైఫై వాడకూడదని అన్నారు. కొటాక్ మహీంద్రా బ్యాంకు ముప్పాళ్ళ మండల శాఖ అసిస్టెంట్ మేనేజర్ టివియస్ ప్రసాద్ మాట్లాడుతూ మన డబ్బులు కొట్టేయడానికి సైబర్ నేరగాళ్లు పొంచి వున్నారని, ఇప్పటి వరకు సైబర్ నేరాల వలన ఆంధ్రప్రదేశ్ లో 800కోట్ల ప్రజల సొమ్ము నష్టం జరిగిందన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కొండపల్లి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతీయ రిజర్వు బ్యాంకు నిర్దేశాల ప్రకారం ప్రతి బ్యాంకులో వుండే నిరర్థక ఖాతాల నుంచి వచ్చిన డబ్బుతో గ్రామాలలో సదస్సులు ఏర్పాటుచేసి ఖాతాదారులు మోసపోకుండా ఉండటానికి అవగాహన చేయడం జరుగుతుందన్నారు. ల్యాంప్ సంస్థ నుండి రిసోర్స్ పర్సన్ ఎస్ కె. బాజీ, వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ సిహెచ్ సౌభాగ్యం,ల్యాంప్ సంస్థ నుండి రిసోర్స్ పర్సన్ తురకా మంగయ్య తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి , షేక్ భాను, ఎమ్మెల శౌరయ్య, డ్వాక్రా సభ్యులు మరియు, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# షాడో ఎమ్మార్వోగా కంప్యూటర్ ఆపరేటర్..!?

## భారీగా అవినీతి,లక్షల్లో సంపాదన..!?

- జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు ఆరోపణ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న "షబ్బీర్" అనే వ్యక్తి మహిళా ఉద్యోగుల పట్ల అనుచితంగా, అభ్యంత రకరంగా ప్రవర్తిస్తున్నాడని, ఎమ్మార్వోను గుప్పెట్లో పెట్టుకుని కార్యాలయంలోని ప్రభుత్వ అధికారుల నెత్తిమీద ఎక్కి స్వారీ చేస్తున్నాడని, తనకి నచ్చినవారిని, లంచాలు ఇచ్చే దిగువ శ్రేణి ఉద్యోగులను మంచిగా చూసుకుంటూ నిజాయితీగా ఉండేవారిని వేధిస్తున్నాడని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు ఆరోపించారు.గత పదేళ్ళుగా ఒకే కార్యాలయంలో పనిచేసి పాతుకు పోయిన ఈ ఒప్పంద ఉద్యోగి కోటి రూపాయిలు పెట్టి ఇటీవలే ఇల్లు కట్టించాడంటే ఇతని అవినీతి స్థాయిని అంచనా వేసుకోవచ్చు అని అన్నారు."పై అధికారులకు, ప్రజాప్రతినిధులకి లంచాలు ఇస్తున్నాను, నన్నెవ్వరూ పీకలేరని" తల ఎగరేసి చెప్పున్న ఇతను ప్రతినిత్యం ఎమ్మార్వోను గుంటూరు నుండి సత్తెనపల్లికి కారులో అప్, డౌన్ తిప్పుతూ, ఎమ్మార్వోకు అన్ని పనులు చేసి పెడుతూ, ఆకట్టుకుని అతని డ్యూటీ కూడా షబ్బీరే చేస్తున్నాడని విమర్శించారు.ల్యాండ్ కన్వర్టింగ్ వంటి పెద్ద పెద్ద వ్యవహారాల నుండి ఓబీసి మరియు ఇతర ధ్రువ పత్రాలు ఇచ్చేవరకూ మొత్తం షబ్బీరే చక్కబెడుతున్నట్లుగా తెలిసిందన్నారు. డిజిటల్ సంతకాలు కూడా ఇతని పరిధిలోనే ఉండడం వల్ల ఇతని ఆగడాలకు, అవినీతికి హద్దే లేకుండా పోతుందన్నారు.ప్రభుత్వం మారినా ఇటువంటి అవినీతిపరుల్ని ఉపేక్షించడం ద్వారా కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆవేదన చెందారు.రెవెన్యూ ఉన్నతాధికారులు తక్షణమే ఇటువంటి సమస్యలపైన ధృష్టి సారించి, విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై సత్తెనపల్లి ఎమ్మార్వో చక్రవర్తిని వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# మానవత్వపు మనిషి "గంజి వీరాస్వామి"

## 900 మహిళలకు చీరెలు పంపిణీ

## అనారోగ్య బాధితులకు రూ.1 లక్షా 75 వేలు సాయం

**సత్తెనపల్లి,మేజర్ న్యూస్:**

పట్టణానికి చెందిన గంజి వీరాస్వామి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. సమాజ సేవలో 24 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 900 మంది మహిళలు,వృద్దులకు చీరలు పంపిణీ చేశారు. అనారోగ్యం, వృద్దాప్యం, ప్రమాదం, పక్షవాతం, క్యాన్సర్ వల్ల జీవనానికి లేదా వైద్యానికి ఇబ్బందిగా ఉన్న వారికి రూ.1 లక్షా 75 వేలు సాయం అందించారు. ఒక వికలాంగురాలుకి మూడు చక్రాల బండిని



బహుకరించారు. పట్టణంలోని రైల్వే గేట్ వద్ద ఉన్న రామాలయం ఆవరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఫణిదం చేనేత సొసైటీ అధ్యక్షులు కట్టా శివ దుర్గారావు సభాధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఒంగోలు మెరైన్ సిఐ శింగిరేసు సాంబశివరావు, గుంటూరు సిఐడి సీఐ అవ్వారు వెంకట బ్రహ్మం మాట్లాడుతూ వీరాస్వామి నిజాయితీ తమను ఆకట్టుకుందని, అతనికి అందజేసిన ప్రతి రూపాయి పేదలకు చేరుతుందని అన్నారు. నిజంగా సాయం కోసం ఎవరైతే ఎదురు చూస్తారో అలాంటి వారిని గుర్తించి వారికి సహాయం చేస్తున్నారని కొనియాడారు.24 ఏళ్లుగా సమాజ సేవ చేస్తుండటం గొప్ప విషయం అన్నారు. ఆయన చేసే కార్యక్రమాలకు తమ వంతు ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు గంజి వీరాస్వామి మాట్లాడుతూ.. తను నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలన్నిటికీ తన తల్లిదండ్రులు స్ఫూర్తి అని, తల్లిదండ్రులను ప్రతి ఒక్కరు బాగా చూసుకోవాలని



సూచించారు. తన్ను తనను ప్రోత్సహిస్తున్న సిఐలు సాంబశివరావు, బ్రహ్మం, దామర్ల వెంకట సుబ్బారావులకు, ఇతర దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. వార్డ్ కౌన్సిలర్ మేరీ గ్రేస్,ప్రముఖ సీనియర్ న్యాయవాదులు పిన్నమనేని పాములయ్య, దివ్వెల శ్రీనివాసరావు, జనవారధి చంద్ర ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గంజి ప్రసాద్, రంగా సురేష్, గాత్రం కోటేశ్వరరావు, అనుముల పారారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్యూ ఎల్.ఎల్.బి పరీక్షలను సందర్శించిన సమన్వయకర్త ఆచార్య సుబ్బారావు



ఏ ఎన్ యు / పెదకాకాని, మేజర్ న్యూస్:
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న ఎల్.ఎల్.బి పరీక్షలు జరిగే తీరును పీజీ అండ్ ప్రొఫెషనల్ కోర్సుల సమన్వయకర్త ఆచార్య ఎం.సుబ్బారావు బుధవారం పరిశీలించారు. విశ్వవిద్యాలయం పరిధిలో మూడు సంవత్సరాల ఎల్.ఎల్.బి 5వ, సెమిస్టర్, ఐదేళ్ల ఎల్.ఎల్.బి 9వ,సెమిస్టర్ ( రెగ్యులర్,సప్లమెంటరీ) పరీక్షలు నాలుగు పరీక్ష కేంద్రాల్లో ఈ నెల 19న ప్రారంభమ య్యాయి.ఈ పరీక్షలు బుధవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా సమన్వయకర్త ఆచార్య సుబ్బారావు గుంటూరులోని ఏసీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల హాల్ టికెట్లు పరిశీలిం చడంతోపాటు పరీక్షలు జరిగే తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు జరుగుతున్న తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమన్వయకర్త ఆచార్య సుబ్బారావు మాట్లాడుతూ ఎల్.ఎల్.బి పరీక్షల నిర్వహణకు ముందుగానే చేసిన ఏర్పాట్లతో నాలుగు పరీక్ష కేంద్రాల్లో సజావుగా జరిగాయన్నారు. పరీక్షలు సమర్థవంతంగా జరగడానికి నాలుగు పరీక్ష కేంద్రాల్లో పరిశీలకులను కూడా నియమించామని ఆయన చెప్పారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా పరీక్షలు సజావుగా ముగిశాయని ఆయన పేర్కొన్నారు.

## రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది




మాచవరం, మేజర్ న్యూస్
మాచవరం మండలంలోని కొత్త గణేషుని పాడు., మల్లవోలు గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని కె రామమ్మ పంటలను పరిశీలించి వివిధ పంటలలో యొక్క యాజమాన్యాన్ని రైతులకు వివరించడం జరిగింది.
ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పండించిన రైతులు సీసీఐ లో అమ్ముకోవాలంటే రైతు సేవా కేంద్రంలో ముందుగా నమోదు చేయించి తేమ శాతం ఆధారంగా పత్తి కొనుగోలు చేయడం.అలాగే వరి పంట వేసిన రైతులు కూడా మీ యొక్క రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా తెలియజేసి, 75 కేజీల వరి బాస్త గ్రేడ్ -1740 , కామన్ వెరైటీ 1720 గా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో కొత్త గణేష్ పాడు సర్పంచ్ పీ నర్సింహారావు, గ్రామ రైతులు నాయకులు పాల్గొనడం జరిగింది.

## అక్రమంగా మద్యం అమ్మితే సహించేది లేదు

### - సీఐ శ్రీనివాస రావు



శావల్యాపురం మేజర్ న్యూస్
ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని శావల్య పురం మండలం మరి యు గ్రామంలో శ్రీనివాస్ రావు వద్ద ఎలాంటి అనుమతి లేని అమ్ముతున్న అక్రమ మద్యం డ్యూటీ లో లిక్కర్ ఏడు బాటిల్స్ స్వాధీనం చేసుకొని అరెస్టు చేయడం జరిగింది సీఐ శ్రీనివాసరావు ఎస్సై విమల తెలిపారు వినుకొండ రూరల్ ప్రాంతానికి చెందిన పాత ముద్దాయిలను షాపుల నిర్వాహకులు వినుకొండ ఎమ్మార్వో గారి ముందు బైండ్ ఓవర్ చేయటం జరిగినది అని తెలిపారు

## దుగ్గిరాల మండల గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



దుగ్గిరాల, మేజర్ న్యూస్ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరు కాగా వాటిని మంత్రి నారా లోకేష్ ఆదేశాల తో స్థానిక నాయకులు బుధవారం బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశారు .దుగ్గిరాల గ్రామానికి చెందిన చిల కా క దిలీప్ రాజు. కు మూడు లక్షల 55,వేలు , పెదపాలెం గ్రామానికి చెందిన యలవర్తి హనుమంతరావు. కు 85,000 , మో రంపూడి గ్రామానికి చెందిన బత్తుల గోపీచంద్ కు 25,000. రే వీంద్ర పాడు గ్రామానికి చెందిన శృంగారపాటి సుజాత కు 84000 అందజేశారు .ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు అనిత, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గుడూరు వెంకటరావు, మా జీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీ కృష్ణ ప్రసాద్, సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్, ఎంపిటిసి కొప్పుల మధు ,దేవరపల్లి చంటి ,ఇంటూరి శ్రీను, జి .సత్యనారాయణ, జముదు గాని భుజంగరావు ,పి. ఏడుకొండలు, కే. జస్వంత్ ,కేసం.నేని వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏసు రాజును వేధిస్తున్న అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి - అశోక్ సింహ యాదవ్

మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ :



గ్రామ సచివాలయ సర్వేయర్ ఏసు రాజు పై వేధింపులకు గురిచేస్తున్న తాళ్లపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ పై తగిన చర్యలు తీసుకోవాలి అని పట్టణంలోని స్థానిక యాదవ్ సంఘ యాదవ్ ఉత్థాన్ సమితి భారత్ – ఏపీ సంఘ జిల్లా అధ్యక్షులు మున్నా అశోక్ సింహ యాదవ్ అన్నారు. మాచర్ల పట్టణంలోని యాదవ సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ సమావే శంలో ఆయన మాట్లాడుతూ మాచర్ల మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామ సచివాలయంలో సర్వేయర్ గా పని చేస్తున్న కేసబోయిన ఏసు రాజు ను కులం పేరుతో దూషిస్తూ, తనపై వత్తిడికి గురిచేస్తు, ఏసు రాజు అనే పేరు పెట్టుకున్నడాని తనను చులకనగా చూస్తూ వేధిస్తున్న ఆ సెక్రటరీ పై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.
ఆ సెక్రటరీ గతంలో కూడా ఒక మహిళ ఉద్యోగిపై అసభ్యంగా ప్రవర్తించిన దాఖలాలు ఉన్నాయని, ఆ సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగులను అధికారులు విచారించాలని కోరారు.
యాదవులపై దాడి చేసిన, కులం పేరుతో దూషించినా సహించే ప్రసక్తేలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం ప్రత్యేక చట్టం తెస్తామని పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని వీలైనంత త్వరగా బీసీల చట్టాన్ని అమలు చేయాలని కోరారు.

## పవిత్రమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలి

### గుంటూరు కమిషనర్ శ్రీనివాసులు పిలుపు

గుంటూరు, మేజర్ న్యూస్
రాష్ట్ర, దేశ భవిష్యత్ నిర్ధారణ చేసే నాయకులను ఎన్నుకునే ఓటు హక్కును 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కల్గి ఉండాలని గుంటూరు నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనలతో స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో విద్యార్థినీలకు ఓటు హక్కుపై అవగాహన స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం) కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం



మార్గదర్శకాల మేరకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కల్గి ఉండాలన్నారు. ఓటు ద్వారా తమకు నచ్చిన, సమర్ధవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే వీలు కల్గుతుంద న్నారు. జనవరి 1, 2025 నాటికి 18 ఏళ్లు నిండే ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను బిఎల్ఓల ద్వారా లేదా ఆన్ లైన్ ద్వారా కూడా చేసుకోవచ్చని పేర్కొన్నారు. నూతన ఓటర్ కార్డ్ లు జనవరి 25 నాటికి అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఏఈఆర్ఓ, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, స్వీప్ నోడల్ అధికారి దుర్గాబాయి, స్కూల్ ఎడ్యుకేషన్ ఏడి నిర్మలారాణి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్న కుమారి, సూపర్వైజరి అధికార్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# అయ్యప్ప, మాలధారులకు చీఫ్ జీవి అన్నప్రసాద వితరణ



**వినుకొండ, మేజర్ న్యూస్**

అయ్యప్పమాల వేసుకున్నది ధర్మాన్ని ఆచరించమని, ధర్మానికి అండగా ఉండటా నికేనని చెప్పారు ప్రభుత్వ చీఫ్ విప్, విను కొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అయ్యప్ప మాల వేసుకున్న వారందరూ దీక్ష ముగిసిన తర్వాత కూడా పవిత్రయజ్ఞంగా మన ప్రాంతం అభివృద్ధి చెందడానికి అందరూ సహకరించాలని కోరారు. వినుకొండ పాత శివాలయంలో బుధవారం అయ్యప్ప, శివ, భవానీమాత మాలలు ధరించిన దీక్షాపరులకు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నప్రసాదం సదుపాయం కల్పించారు. సొంత ఖర్చులతో స్వాములకు సద్ది(అన్నదానం) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి జీవీ ఆంజనేయులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు వేదాశీర్వచాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ అయ్యప్ప, శివమాలధారులకు అన్నదానం దేవుని కృపగా భావిస్తున్నానని చెప్పారు. చాలా సంతోషంగా ఉందని, స్వాములంతా వచ్చి ప్రసాదం స్వీకరించినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. మాలధారులకు భగవంతుడు ఆయురారోగ్యాలు అందించాలని, ఆ అయ్యప్పస్వామి, పరమేశ్వరుడు, భవానీమాత కోరుకున్న కోరికలను నెరవేర్చాలని, మీరంతా అనుకున్న పవిత్ర యజ్ఞాన్ని నెరవేర్చాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ప్రత్యేకంగా అయ్యప్ప మాలకు ఒక విశేషం ఉందని, అధర్మం నుంచి ధర్మం వైపు నడవాలని, చెడు నుంచి మంచివైపు నడవాలని, అందరినీ ప్రేమగా చూసుకోవాలని, అందరికీ ప్రేమ, సంతోషం పంచాలని, అందరూ సంతోషంగా ఉంటూ అందరికీ సంతోషాన్ని పంచడమే దేవుడు మనికిచ్చిన జ్ఞానమని పేర్కొన్నారు. కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తూ భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్న వారందరినీ హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.

# పట్టణంలో పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు



**తెనాలి, మేజర్ న్యూస్**పట్టణంలో పారిశుద్ధ మెరుగుదలకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక చెప్పారు. పట్టణంలోని 28వ వార్డులో పారిశుద్ధ పనులను ఆమె బుధవారం పరిశీలిం చారు. శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ యాతటి అనిల్, మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి ,అసిస్టెంట్ ఇంజనీర్ సునీల్ కుమార్,మునిసిపల్ ప్రజారోగ్య అధికారిణి హెలెన్ నిర్మల, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్తి, నేటి పన్ను వసూలు పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

గుంటూరు, మేజర్ న్యూస్ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి, నీటి పన్నుబకాయిల వసూళ్లపై అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఆదేశించారు. బుధవారం కమిషనర్ చాంబర్ లో డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లతో ఆస్తి, ఖాళీ స్థల పన్ను, నీటి మీటర్ల చార్జీల వసూళ్ల వేగవంతం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వారీగా పన్నుల వసూళ్లపై సమీక్షించి, వసూళ్ల లక్ష్యానికి తగిన విధంగా లేవని, రాబోవు రెండు రోజుల్లో వార్డ్ సచివాలయాల వారీగా అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పన్ను వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. పెద్ద మొత్తంలో బకాయి ఉన్న అసెస్మెంట్ల నుండి వసూళ్ళకు రెవెన్యూ అధికార్లు చొరవ చూపాలన్నారు. త్రాగునీటి పన్నుకూడా పెద్ద మొత్తంలో పెండింగ్ ఉందని, బకాయిల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వేగవంతం చేయాలని ఆదేశించారు. వార్డ్ సచివాలయాల వారీగా ప్రతి అసెస్మెంట్ ని తనిఖీ చేసి, అండర్, అన్ అసెస్మెంట్లను గుర్తించి, తదుపరి సమావేశం నాటికి డిమాండ్‌లో పురోగతి ఉండాలన్నారు.

# విశ్వసాయి జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొన్న జీవీ, మక్కెన

**వినుకొండ మేజర్ న్యూస్**

డిగ్రీలకంటే కూడా జీవితంలో విజయం సాధించడం ముఖ్యమని, ఆ విజయాలూ ఉన్నతంగా ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయు లు. జీవితంలో డబ్బు సంపాదన అవసరమే అయినా జీవితంలో మంచి పేరుప్రతిష్ఠలు తెచ్చుకో వడం కర్తవ్యంగా భావించాలని సూచించారు. వినుకొండ విశ్వసాయి జూనియర్ కళాశాల, మహిళా జూనియర్ కళాశాల 7వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మనాయుడు కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు చీఫ్ విప్ జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన బహుమతులు అందజేశారు. జీవీ ఆంజనేయులుతో పాటు మక్కెనను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. అనంతరం చీఫ్‌విప్ జీవీ మాట్లాడుతూ ఇక్కడ చదివిన వారు పోటీ పరీక్షల్లో, ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించి తక్కువకాలంలోని మంచిపేరు తీసుకొచ్చారన్నారు. ట్రిపుల్ ఐటీ, ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. వినుకొండలో చదువుకుని ఎంసెట్‌లో ర్యాంకులు, ఎంబీబీఎస్ సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ ఈ విజయ పరంపర కొనసాగించి వినుకొండకు రాష్ట్ర, జాతీయస్థాయిలో టాప్ ర్యాంకులు తీసుకురావాలన్నారు. తక్కువఫీజుతో మధ్య తరగతి, పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తున్నందుకు కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. తన తండ్రితో పాటు మక్కెన మల్లికార్జునరావు నాన్నది చిన్న రైతు కుటుంబాలన్నారు. అబ్దుల్ కలాం, అంబేద్కర్ లాంటి మహానుభావులు నిరుపేద కుటుంబాల నుంచే వచ్చినా చదువుతోనే ఉన్నతశిఖరాలకు ఎదిగారని గుర్తుచేశారు. జాషువా లాంటివారు ఈ గడ్డపై పుట్టారన్నారు. వినుకొండ ప్రాంతంలో మట్టిలో మాణిక్యాలందరి ప్రతిభ భవిష్యత్తులో వెలుగులోకి వస్తుందన్నారు. ఇంజినీర్లు కావచ్చు, వైద్యులు కావచ్చు, తనలా డిగ్రీ ఫెయిలైన వారు కూడా ఉండొచ్చని, డిగ్రీ ఫెయిలైన పర్వాలేదు కానీ జీవితంలో విజయం సాధించడం ముఖ్యమని పిలుపునిచ్చారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగాలు కావచ్చు మరికొంతమంది ప్రైవేట్ పారిశ్రామికవేత్తు కావచ్చు.. ఎవరు ఏ బాధ్యతలో ఉన్నా ఇష్టమైన రంగం ఎంచుకుని అత్యున్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ప్రతిఒక్కరూ మన ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. తల్లి, తండ్రి, గురువు, దైవాన్ని ఎవరైతే గౌరవిస్తారో, పూజిస్తారో వారే జీవితంలో అత్యున్నత శిఖరాలకు ఎదుగుతారని పేర్కొన్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చాలా అవసరమని, అందులో భాగంగానే విద్యార్థులు, యువతలో నైతిక విలువలు పెంచేందుకు చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా ప్రభుత్వం నియమించిందని తెలిపారు. వినుకొండలో ఏడాదికి ఒకసారి విద్యార్థుల కోసం పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమం ఏర్పాటు చేయాలని తన కోరిక అన్నారు జీవీ. శివశక్తి ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మంచి మంచి పర్సనాలిటీ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమాలు, లీడర్‌షిప్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అలాంటి కార్యక్రమాల్లో విద్యార్థినీ విద్యార్థులంతా పాల్గొనాలని సూచించారు.






## 7న విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విద్యార్థుల 2వ స్నాతకోత్సవం

- ముఖ్య అతిథిగా హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవ రావ్
- 858 మంది విద్యార్థులకు డిగ్రీలు



ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విద్యార్థుల 2వ కాన్వకేషన్‌కు సంబంధించిన ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో :** విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆన్‌లైన్ లెర్నింగ్, ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్‌లో ఎంసీఏ, ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు డిసెంబర్ 7వ తేదీ శనివారం రోజున 2వ స్నాతకోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు విశ్వ విద్యాలయ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు కలిసి స్నాతకోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ డిసెంబర్ 7న జరిగే 2వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీక్రిష్ణ దేవ రావ్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. 2వ స్నాతకోత్సవం సందర్భంగా తమ యూనివర్సిటీ 858 (ఎంబీఏ-668, ఎంసీఏ-190) మంది ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనుందని వైస్ చాన్స్‌లర్ తెలిపారు. 7న జరిగే 2వ స్నాతకోత్సవ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్, చాన్స్‌లర్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## గుంటూరు పశ్చిమలో పలు అభివృద్ధి పనులు

- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళ మాధవి శంకుస్థాపన



**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గములోని 45వ డివిజన్ లో సిసి రోడ్లు మరియు డ్రైన్లు వంటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళ మాధవి బుధవారం శంకుస్థాపన చేశారు. 45వ డివిజన్‌లోని 3 ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ... రూ.68.60 లక్షల నిధులతో గుంటూరు నగరాన్ని మహా నగరాలకు దీటుగా దీర్చిదిద్దుతామని, గత పాలకుల అసమర్థతో నియోజకవర్గంలో అనేక చోట్ల యూజీడి పనులు నిలిచి పోయాయని, త్వరలోనే మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ సహకరముతో పనులను చేపడతామని ఎమ్మెల్యే గళ్ళ మాధవి హామినిచ్చారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగముగా జరుగుతున్నాయని, నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలతో పాటు, కనీస సౌకర్యాలను ఖచ్చితంగా అందిస్తామని ఎమ్మెల్యే గళ్ళ మాధవి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి వెంకటేశ్వరావు, కొమ్మినేని కోటేశ్వరరావు, దామచర్ల శ్రీనివాస్ రావు, ముత్తునేని రాజేష్, కన్నసాని బాజి, రఫీ, సాయి, బెజవాడ కృష్ణ రెడ్డి,శోభారాణి తదితరులు పాల్గొన్నారు. జివిఆర్, యస్ కాలేజి రోడ్ లోని శాంతినగర్ 1,2 లైన్లలో రూ.30 లక్షలతో 646 మీటర్లతో సిసి రోడ్లు, డ్రైన్లు ముత్యాల రెడ్డినగర్ 10 లైన్‌లో రూ.9.90 లక్షలతో 60 మీటర్లతో హెచ్.డి.పి.ఈ పైప్ లైన్, సిసి రోడ్డు గౌతమి నగర్ 5వ లైన్‌లో 28.70 లక్షలతో 150 మీటర్లతో 450 MM సిసి డ్రైన్లు పనులు ప్రారంభించనున్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవం ప్రతిబింబించేలా..

### తపాలా స్టాంప్ ల ఆవిష్కరణ పై పెమ్మసాని స్పష్టత

### ఫిలాటెలిక్ అడ్వైజరీ కమిటీ(పి.ఏ.సీ) సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని వెల్లడి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

'భారతదేశ సంప్రదాయం, చరిత్రకారులు ఘనతను ప్రతిబింబించడంతోపాటు తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఫిలాటెలి ఆవిష్కరణలు జరగాలి.' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు.

ఢిల్లీలో గల స్థానిక డాక్ భవన్ లో జరిగిన ఫిలా టెలిక్ అడ్వైజరీ (పి.ఎ.సి - తపాలా స్టాంపుల విభాగం) ప్రత్యేక సమావేశం డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిలాటెలిక్ నూతన కార్యక్రమాలను రూపొందించాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపదను సంరక్షించడం, దేశ ప్రగతిశీల దృక్పథంలో లోతైన సంబంధాలను పెంపొందించేలా ఫిలాటెలి భవిష్యత్ కార్యక్రమాలు ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమంలో భాగంగా గతంలో జరిగిన జిల్లా, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి ఎగ్జిబిషన్ ల గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు. కాగా త్వరలో విడుదల చేయబోవు తపాలా




స్టాంపుల విషయంలో పెమ్మసాని గారు ఒక స్పష్టమైన ఆదేశాలను సూచించారు. ఏఎన్ఆర్ శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో సెప్టెంబర్ లో విడుదల చేసిన (అక్కినేని నాగేశ్వరరావు) గారి స్మారక తపాలా స్టాంపు విడుదలలోను పెమ్మసాని గారి చొరవ ప్రధానమైనదని చెప్పవచ్చు.

ఈ కార్యక్రమంలో 20 వినూత్న స్టాంపులతో పాటు మొత్తం 51 తపాలా స్టాంపులకు ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎంపీ(లోక్ సభ) దేవ్ సింహ చౌహాన్, ఎంపీ (రాజ్యసభ) ఎస్ సెల్వే గానా బాతి, సెక్రటరీ శ్రీమతి వందిత కౌల్, డైరెక్టర్ జనరల్ గా శరణ్ తదితర గౌరవనీయ సభ్యులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిషేదించాలంటూ చేబ్రోలులో

# కొవ్వొత్తుల ర్యాలీ

**చేబ్రోలు, మేజర్ న్యూస్** బాల్య వివాహాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని స్వచ్ఛంద సేవా సంస్థ క్రాఫ్ కమ్యూనిటీ సోషల్ వర్కర్ అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలు బుధవారం రాత్రి బాల్య వివాహాల నిషేధంపై నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో ఆమె ముఖ్యంగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, తల్లిదండ్రులు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలను నిషేధించేందుకు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు పరిపూర్ణమైన అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. బాలలకు వివాహం చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటారని ఆమె చెప్పారు. ఇందుకుగాను రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా రూ. లక్ష జరిమానా విధించే అవకాశం ఉందని ఆమె చెప్పారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించేందుకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు లోని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బాల్యవివాహారహిత సమాజమే లక్ష్యం బొల్లాపల్లి ఎస్సై బాలకృష్ణ

**బొల్లాపల్లి మేజర్ న్యూస్**

బొల్లాపల్లి గ్రామంలో జరిగినటువంటి బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొల్లాపల్లి ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ చిన్నతనంలో చిన్నపిల్లల గా ఉన్న వాళ్లకు పెళ్లిళ్లు చేయడం వల్ల పిల్లలకు జన్మనిచ్చే టైంలో వాళ్ళ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆరోగ్యపరమైన సమస్యలతో బాధపడు తున్నారని



అదేవిధంగా చిన్నత నంలో పెళ్లి చేయటం వల్ల సమాజం పైన ఎలాంటి అవగాహన ఉండదు. ఆడవాళ్ళు అయినా మగవాళ్ళ కైనా 18 సంవత్స రాల నిండిన వాళ్లకే వివాహం జరిపించడం వాళ్ళ భవిష్యత్తు తీర్చిదిద్దుకుంటానికి ఆడపిల్లల ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి బాగుంటుందని ఎస్సై బాలకృష్ణ గారు తెలి పారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.